కేతకీలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఝరాసంగం, జనవరి16: ఝరాసంగం మండలంలోని దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వరస్వామి ఆలయం, బర్దిపూర్ దత్తగిరి మహరాజ్ ఆశ్రమాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

సోమవారం అర్చకుడు ఆలయ రాజగోపురం ఎదుట ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలోని పార్వతీసమేత సం గమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఎమ్మెల్యేను పూలమాల శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో రమేశ్, వీరన్న, హనుమంతరావు పాటిల్, శారదాభాస్కర్‌రెడ్డి, మల్లన్న పటేల్, శంకర్ పాటిల్ పాల్గొన్నారు.

కేతకీలో ప్రత్యేక పూజలు చేస్తున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

పాడిపంటలతో ప్రజలు సంతోషంగా ఉండాలి

సంగారెడ్డి, జనవరి16: సంక్రాంతి పండుగ అనగానే పాడి పంటలతో ప్రతి ఇల్లు కళకళలాడుతుందని, అన్నదాతలు కష్టపడి పండించిన పంటలు ఇల్లు చేరుతున్న సమయంలో వచ్చేదే సంక్రాంతి పండుగని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సోమవారం మరక సంక్రాంతి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిపి పండుగ వేడుకల్లో పాల్గొని గాలిపటాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను ఆశీర్వదించిన ప్రజలందరికీ రుణపడి ఉంటానన్నారు. ప్రజలకు ఏ పని అవసరమున్నా అందుబాటులో ఉంటూ పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి, మామిళ్ల రాజేందర్, మల్లు యాదవ్, నక్క నాగరాజు గౌడ్, గోవింద్ బాబాచారి, పరశురామ్ నాయక్, రమేశ్ ఠాకూర్, అజీమ్ పాల్గొన్నారు.

గాలిపటాలు ఎగురవేసిన ఎమ్మెల్యే చింతాప్రభాకర్

నంది వాహన సేవలో ఊరేగిన వీరభద్రస్వామి

గుమ్మడిదల, జనవరి16: సంక్రాంతి, కనుమ పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రకాళీ అమ్మవారితో కలిసి వీరభద్రస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం వీరన్నగూడెంలోని బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయంలో భక్తులు కిటకిటలాడారు. అధికసంఖ్యలో వచ్చిన భక్తులు స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా అమ్మవారితో కలిసి నంది వాహన సేవలో పురవీధుల మీదుగా స్వామివారు భక్తులకు దర్శనమించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఈవో శశిధర్‌గుప్తా, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు రవీంద్రమూర్తి, సోమయ్య, అర్చక బృందం సభ్యులు పాల్గొన్నారు.

నంబీశ్వర వాహన సేవలో భక్తులకు దర్శనమిస్తున్న వీరభద్రస్వామి

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఉమ్మడి జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ శివలింగయ్య

జహీరాబాద్, జనవరి 16: లారీ డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచుకొని, ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలని ఉమ్మడి జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ శివలింగయ్య తెలిపారు. సోమవారం జహీరాబాద్ మండలంలోని 65వ జాతీయ రహదారిపై చిరాగ్‌పల్లి శివారులో ఉన్న రవాణా శాఖ చెక్‌పోస్టు వద్ద జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ జనవరి 15 నుంచి ఫిబ్రవరి 14 వరకు రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. రహదారి నిబంధనలను వాహనదారులు పాటించాలన్నారు. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రహదారి ప్రమాదం జరుగుతుందన్నారు. ప్రతి 3 నిమిషాలకు రహదారి ప్రమాదాల వల్ల ఒకరు చనిపోతున్నారని చెప్పారు. అనంతరం రహదారి భద్రతావారోత్సవాల ప్రచార రథాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు ఇన్‌చార్జి ఎంవీఐ శ్రీనివాస్ గౌడ్, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది, లారీ డ్రైవర్లు ఉన్నారు.

PUBLIC NOTICE

My client **Vadla Bhavani w/o Vadla Sudarshana Chary**, aged 35 years and presently residing with her mother at Old MIG House No.2292, BHEL Nallagandla Village under Serilingampally Mandal of Ranga Reddy District is causing this public notice through me cautioning the concerned. That she has married Vadla Sudarshana Chary s/o Vadla Kishtaiah and Vadla Indiramma, resident of H.No.1-16, Kandi Village, Kandi Mandal, Sangareddy District, on 28-4-2012 and lead marital life for sometime. During the wedlock the couple are blessed with a male child, who is now 10 years old and studying 4th class in a private school. That differences arose between my client and her husband Mr.Vadla Sudarashana Chary and consequently her husband Sudarshana Chary filed a Divorce petition against her vide HMOP.No.23 of 2016 on the file of the Hon'ble Senior Civil Judge, Sangareddy. My client has contested the case and informed the court that she wants to live with her husband. Therefore. the Hon'ble Court dismissed the said HMOP. Her husband Sudarshana Chary filed appeal against the same in High Court, Hyderabad vide CMA.No.336 of. 2020, which is still pending. That in the recent past, it is reliably learnt that my client's husband is trying to get married for second time. In their relatives circle he has already informed some of them to look for a girl for him for his second marriage. My client's husband has thus decided to get married for second time suppressing the existing marriage with my client. Thus he is also trying to cheat an innocent girls with a trap of marriage hiding his existing marriage with my client. That if any girl marries him ignoring my client's exiting marriage with him and existence of my client's 10 year old son, such girl will have serious legal consequences. Therefore, on being advised by the well wishers, my client is issuing this notice cautioning the people to be cautious with her husband Vadla Sudarshana Chary if he approaches anybody with a marriage proposal. That Vadla Sudarshana Chary's first his wife living till date with a 10 year old son and hence, my client cautions the concerned persons.. **Hence, this caution notice under the instructions of my said client Vadla Bhavani.**

Sd/-
Yadaiah Jetti, Advocate
Maruthi Nagar, Shaikpet, Hyderabad
Date: 16-1-2024 **Ph:9848933627**

ఆభరణాల ఊరేగింపు

సంగారెడ్డి, జనవరి16: శబరి గిరీశుడు అయ్యప్ప స్వామి ఆభరణాల శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం మ కర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకు ని పట్టణంలోని సంజీవనగర్ హనుమాన్ ఆలయం నుంచి కిందిబజార్‌లోని నవరత్న హనుమాన్ సహిత అయ్యప్ప స్వామి ఆల యం వరకు ఆభరణాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.

ఆభరణాల ఊరేగింపు

సదాశివపేట, జనవరి 16: అయ్యప్పస్వా మి స్వర్ణాభరణాల ఊరేగింపును సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సంగమేశ్వర మందిరం నుంచి ప్రారంభమైన ఆభరణాల ఊరేగించారు.

కల్యాణానికి ఉత్సవ విగ్రహాలను తీసుకువస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఆలయ ప్రాంగణంలో స్వామివారి కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

గుమ్మడిదలలో గోదారంగనాయకుల కల్యాణాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు

కల్యాణం..కమనీయం

- అంగరంగా వైభవంగా రేజింతల్ సిద్ధి వినాయకుడి కల్యాణం
- భారీగా తరలివచ్చిన భక్తులు

న్యాల్‌కల్, జనవరి 16 : న్యాల్‌కల్ మండలంలోని రేజింతల్ శివారులో స్వయంభూవుగా వెలిసిన సిద్ధివినాయకుడి కల్యాణాన్ని సోమవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. స్వామివారి 224వ జయంతోత్సవాల ముగింపును పురస్కరించుకుని కంచికామకోటి పీఠం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం ఆలయంలో స్వామి వారికి వేదపండితులు అభిషేకం, మహామంగళ హారతి తదిత ర పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ రకాల పుష్పాలతో వేదికను శోభాయమానంగా అలంకరించారు. మంగళవాయిద్యాల మధ్య ఆలయ గర్భగుడి నుంచి వేదిక వరకు ఆలయ కమిటీ సభ్యులు వినాయకుడితోపాటు బుద్ధి, సిద్ధి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆనంతరం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా బుద్ధి, సిద్ధిలతో సిద్ధివినాయక స్వామివారికి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. కల్యాణ అనంతరం మహిళలు స్వామివారితోపాటు బుద్ధి, సిద్ధి అమ్మవార్లకు ఒడిబియ్యాన్ని కట్న కానుకలను సమర్పించి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతీమహరాజ్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోల సంజీవ్‌రెడ్డి, హద్నూర్ పీసీఎస్ చైర్మన్ జగన్నాథ్‌రెడ్డి, మం డల నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, శంభునోల నర్సింహారెడ్డి, డప్పూర్ సంగారెడ్డి, తుకాన్న తదితరులు స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కల్యాణోత్సవానికి తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అశోక్ రేజింతల్, ప్రధాన కార్యదర్శి అల్లాడీ నర్సింహులు, ఉపాధ్యక్షుడు నీల రాజేశ్వర్, బస్వరాజ్, సెక్రటరీ కల్వ చంద్రశేఖర్, చిద్రి లక్ష్మణ్, కమిటీ సభ్యులు కోబ్బాజీ రవికుమా ర్, సుధాకర్‌పాటిల్, బస్వరాజ్ సిందోల్, రాజ్‌కుమార్ అగర్వాల్, చంద్రశేఖర్, అశోక్, మేనేజర్ కృష్ణ, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

సిద్ధి వినాయక స్వామికి హారతి ఇస్తున్న మాధవానంద సరస్వతీ మహరాజ్

కనులపండువగా రంగనాయకుల కల్యాణం

గుమ్మడిదల, జనవరి 16: మండలకేంద్రంలోని గుమ్మడిదలలో శ్రీదేవిభూదేవి సమేత కల్యాణవేంకటేశ్వర స్వామి ఆలయంలో కనుల పండువగా గోదారంగనాయకుల కల్యాణా న్ని మంగళవారం వేదపండితులు వైభవంగా నిర్వహించారు. ఆలయ వంశపారంపర్యకులు కేవీ. నర్సింహాచార్యులు, కేవీ.రంగనాథచార్యు లు గోదా రంగనాయకుల కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులు కల్యాణాన్ని తిలకించేందు కు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కనుమ పండుగ సందర్భంగా శ్రీవారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పడమటి లక్ష్మారెడ్డి, సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి, ప్రముఖులు హాజరయ్యారు.

ఆలయ కమిటీ నియామకం

రామచంద్రాపురం, జనవరి 16: ఆర్సీపురం డివిజన్‌లోని మల్లికార్జుననగర్‌కాలనీలో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీని చైర్మన్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షడిగా సత్యనారాయణ, ముఖ్యసలహాదారులుగా వెంకటస్వామి, జగన్మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కృష్ణమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరెడ్డి, ముఖ్యకార్యదర్శిగా నర్సింహారెడ్డి, కోశాధికారిగా రాజేశంను నియమించినట్లు చైర్మన్ తెలిపారు.

24న ఉత్సవాలు

జహీరాబాద్, జనవరి 16: మరిగమ్మ మోతీమాత ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. మొగుడంపల్లి మండలంలోని ఉప్పర్‌పల్లితండాలో ఉన్న ఆలయం వద్ద 29వ ఉత్సవాలను ఈనెల 24, 25న నిర్వహించనున్నారు. మోతీమాత ఉత్సవాలకు మహారాష్ట్ర, కర్ణాటకతోపాటు తెలంగాణలోని పలు జిల్లాలకు చెందిన గిరిజనులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోనున్నారు. భారీసంఖ్యలో భక్తులు వస్తుండడంతో ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

శ్మశాన వాటికను కాపాడాలని వినతి

కోహీర్, జనవరి 16 : కాలనీ సమీపంలోని శ్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని కోహీర్ పట్టణంలోని భీమ్‌నగర్ కాలనీ వాసులు తహసీల్దార్‌ను కోరారు. మంగళవారం కోహీర్‌లోని పోలీస్‌స్టేషన్, గ్రామ పంచాయతీ కార్యాలయం, తహసీల్దార్ శాంతకుమారికి వారు వినతిపత్రం అందజేశారు. శ్మశాన వాటిక ఆవరణలో ఉపాధిహామీ పథకం ద్వారా నిర్మించిన నీటి తొట్టిని తొలగించారని కోరారు. రాళ్లను పాతి కంచెను ఏర్పాటు చేసేందుకు యత్నిస్తున్నారని అధికారుల దృష్టికి తెచ్చారు. శ్మశాన వాటిక స్థలం కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భీమ్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

సదాశివపేట, జనవరి 16 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. మండలంలోని వెల్టూర్‌లో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సర్పంచ్ లక్ష్మారెడ్డి నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారంతో ముగిసింది.

కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చింతాప్రభాకర్ మా ట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. విజేతగా నిలిచిన రాయల్ లెజెండ్ టీమ్‌కి రూ. 50వేలు నగదును, రన్నర్‌గా నిలిచిన ముబారక్‌పూర్ టీమ్‌కు రూ. 25వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ యాదమ్మకిష్టయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

హత్నూర, జనవరి 16: క్రీడల్లో యువత నైపుణ్యం సాధించేందుకు ప్రత్యేక కృషి చేయనున్నట్లు హత్నూర స్పోర్ట్స్ క్లబ్ సభ్యుడు ఆకుల ప్రభాకర్ తెలిపారు. మండలకేంద్రమైన హత్నూరలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్నూరలోని క్రీడాకారులను ఒకే వేదికపైకి తీసుకొచ్చేందుకు నూతనంగా హత్నూర స్పోర్ట్స్ క్లబ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో స్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పలు రకాల క్రీడాపోటీలు నిర్వహించి యువత క్రీడల్లో రాణించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఆశయ్య, కిష్టయ్య, రవి, మారుతిరావు, దుర్గేశ్వర్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, నరేందర్, మధుసూదన్‌గౌడ్, నాగప్రభుగౌడ్, యాదగిరి, మల్లేశం, కుమార్ గౌడ్, బాలకృష్ణగౌడ్ పాల్గొన్నారు.

బావిలో మృతదేహం లభ్యం

న్యాల్‌కల్, జనవరి 16: మండలంలోని హుస్సేల్లి గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో సోమవారం గుర్తు తెలియని మృతదేహం లభించినట్లు హద్నూర్ పోలీసులు తెలిపారు. గ్రామ సమీపంలోని రైతు సమీఖాన్ వ్యవసాయ బావిలో మృతదేహాన్ని చూసిన గ్రామస్తులు కార్యదర్శి నాగభూషణానికి సమాచారం అందించారు. ఆయన పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హద్నూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్రేన్ సాయంతో బావిలో నుంచి మృతదేహాన్ని బయటకు తీశారు. ఘటనా స్థలాన్ని జహీరాబాద్ రూరల్ సీఐ వెంకటేశ్ సందర్శించి పోలీసులు నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ఝరాసంగం, జనవరి 16: పండుగ పూట పతంగి ఒకరి ప్రాణం తీసింది. ఝరాసంగం మండలంలోని పొట్టిపల్లి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. పొట్టిపల్లి గ్రామానికి చెందిన బండమీది విఠల్ కుమారుడు శివకుమార్ (22)గాలిపటం ఎగురవేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బండమీది శివకుమార్ సికింద్రాబాద్‌లోని ఓ కాలేజీలో బీకాం ఫైనలియర్ చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులు కావడంతో గ్రామానికి వచ్చాడు. సోమవారం బంగ్లామీద పతంగులు ఎగురవేస్తూ విద్యుత్ తీగలకు ఇరుకున్న గాలిపటం తీస్తుండగా యువకుడికి షాక్‌తో చేతులు, తలకు తీవ్ర గాయలు కావడంతో జహీరాబాద్ ప్రాంతీయ దనాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. పండుగరోజు కుమారుడు చనిపోవడంతో ఆ కుటుంబంతోపాటు గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జహీరాబాద్ టౌన్ సీఐ రాజు తెలిపారు.

కార్మికుడి మృతి

రామచంద్రాపురం, జనవరి 16: హైరైజ్ అపార్ట్‌మెంట్ పైనుంచి కిందపడి కార్మికుడు మృతి చెందిన ఘటన కొల్లూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తెల్లాపూర్‌లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..తెల్లాపూర్‌లో మైహోమ్ సయూక్ హైరైజ్ అపార్ట్‌మెంట్స్‌ను నిర్మిస్తున్నారు. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన గౌతమ్ సాహు(25) ప్లంబర్‌గా అపార్ట్‌మెంట్స్‌లోని 37వ అంతస్తులో ప్లంబిగ్ పనిచేస్తున క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి పై నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. విష యం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈమేరకు ఇన్‌స్పెక్టర్ రవీందర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అన్నారంలో వ్యక్తి అదృశ్యం

గుమ్మడిదల, జనవరి 16 : మండలంలోని అన్నారంలో వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఎస్సై లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్మడిదల మండలం అన్నారం పంచాయతీలోని ప్రకృతినివాస్‌లో ఉంటున్న బానాల ఓం ప్రసాద్(38) ఈ నెల 14న తన చెల్లెలు ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడు. ఇంటి నుంచి వెళ్లిన ఓంప్రసాద్ తన స్నేహితుడు ఉండే ప్రగతినగర్‌కు వెళ్లినట్లు భార్య స్రవంతికి చెప్పాడు. ఇంటికి తిరిగి రాకపోవడంతో అతడి భార్య సోమవారం 15న పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించింది. పోలీసులు అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పోలీసులపై దాడి...పలువురి అరెస్టు

జహీరాబాద్, జనవరి 16: పోలీసులపై దాడి చేసిన వారిని రిమాండ్‌కు తరలించామని సీఐ రాజు తెలిపారు. మంగళవారం జహీరాబాద్ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆదివారం పస్తాపూర్‌లో రాత్రి 10:30గంటల సమయంలో పంచాయతీ కార్యాలయం సమీపంలో గొడవ జరుగుతుందని 100కు సమాచారం రావడంతో రక్షక్ విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ తిరుపతి మరో ఇద్దరు కానిస్టేబుళ్లు ఘటనా స్థలానికి వెళ్లగా పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో బ్లూకోర్ట్సుకు సమాచారం ఇచ్చారన్నారు. బ్లూకోర్ట్సు కానిస్టేబుళ్లు శ్రీనివాస్, హోంగార్డు అశోక్ వెళ్లి గొడవపడుతున్న వారిని నివారించేందుకు ప్రయత్నం చేశారు. గ్రామస్తులు గౌస్‌షా, కాలపల్లి యోసేఫ్, ప్రవీణ్, చాకలి శ్రీను, సిరాజ్, జనార్దన్ కలిసి పోలీసులతో గొడవకు దిగి దాడి చేశారని సీఐ చెప్పారు. విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లపై దాడి చేసిన వారిపై పట్టణ ఎస్ఐ-2 శ్రీనివాస్‌రెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారని చెప్పారు. మంగళవారం ఉదయం వారిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించామన్నారు. న్యాయమూర్తి ఎదుట ప్రవేశ పెట్టగా వారికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారన్నారు. ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామన్నారు. ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

జహీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న పోలీసులు

న్యాల్‌కల్ : హద్నూర్‌లో ఇంటి ఎదుట రంగులతో అందంగా వేసిన ముగ్గు

అమీన్‌పూర్ : సంక్రాంతి సందర్భంగా ఇంటి ఎదుట రంగవల్లికను తీర్చిదిద్దుతున్న మహిళా, చిన్నారి

జిన్నారం : ఊట్ల గ్రామంలో పిల్లలకు పతంగులు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ గంగు రమేశ్

సంక్రాంతి సంబురాలు

నారాయణఖేడ్/ అమీన్‌పూర్/కంగ్టి/కల్హేర్/ నారాయణఖేడ్/జిన్నారం/బొల్లారం/ సంగారెడ్డి/ కంది/మనూరు/న్యాల్‌కల్/జహీరాబాద్, జనవరి 16 : తెలుగు లోగిళ్ల ముంగిట సందడి చేసే సంక్రాంతి పండుగను సంగారెడ్డి జిల్లాలోని పట్టణాలు, పల్లెల్లోని ప్రజలు మూడురోజుల పాటు సంబురంగా జరుపుకొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆడపడుచులు ఇంటి ఎదుట అందమైన రంగులతో ముగ్గులు వేశారు. రంగవల్లుల నడుమ నవధాన్యాలు, గొబ్బెమ్మలు, రేగుపళ్లు పెట్టి సంక్రాంతి పండుగను జరుపుకొన్నారు. పిల్లలు, యువకులు గాలిపటాలు ఎగరేస్తూ మైమరిచిపోయారు. కొంతమంది మహిళలు పిడకలతో మంట పెట్టి కుండలో పాలు పొంగించారు. పిండి వంటలతో ఇండ్లన్నీ ఘుమఘుమలాడాయి. ప్రజలకు ప్రజాప్రతినిధులు, నాయకులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలపడంతోపాటు పతంగులు ఎగురవేశారు. కొన్ని గ్రామాల్లో పండుగ సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీల్లో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్ని బహుమతులు అందజేశారు.

అందోల్ : జోగిపేటలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు

కందిలో గాలిపటాలు ఎగురవేస్తున్న యువకులు

ఆర్సీపురం సండే మార్కెట్‌లో పతంగి ఎగురవేస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

జహీరాబాద్ : శామ్రిక్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

బొల్లారం పారిశ్రామికవాడలో గంగిరెద్దుల విన్యాసాలు

నారాయణఖేడ్ : పట్టణంలోని ఓ ఇంటి ఎదుట వేసిన ముగ్గు